# అవసరం

**ఎంత ఆలోచించినా జానకి చేసిన దుర్మార్గమూ, నీచత్వమూ, అసహ్యమూ ఏమిటో అర్థంకావటంలేదు. ఇన్నాళ్ళ బంధాలు అనుబంధాలు, ఇష్టాలు–అయిష్టాలపై బోలెడన్ని అనుమానాలు వస్తున్నాయి – విజయకి.**

**రక్త సంబంధీకులు...**


**సరిగ్గా మూడేళ్ళ క్రితం జానకికి ఏ సంబంధమూ కుదరటంలేదని భూకంపం వచ్చినంత తల్లక్రిందులయిందీ ఈ రక్తసంబంధీకులే!**

కుప్పిలి పద్మ

సంబంధం నిశ్చయం అయి పెళ్ళి జరిగి, అప్పగింతలప్పుడు కంటినీటితో బెంగపడిందీ ఈ రక్తసంబంధీకులే!

పెళ్ళయి సంవత్సరం తిరగకుండా యాక్సిడెంట్‌లో భర్తని పోగొట్టుకున్న జానకిని చూసి కన్నీరు మున్నీరుగా వస్తున్న దుఃఖాన్ని దిగమింగుతూ ఆమెకి అండగా నిలిచిందీ ఈ రక్త సంబంధీకులే!

ఈ రోజు ఆ జానకి చావుబ్రతుకుల మధ్య ఆస్పత్రిలో



వుంటే అసహ్యించుకుంటూ జానకి బ్రతకాలని ప్రార్థనలు చేస్తున్నదీ ఈ రక్తసంబంధీకులే.

జానకికి క్యారేజ్ తీసుకొని ఆసుపత్రికి బయలుదేరినప్పట్నుంచీ విజయ మనసు అదేపనిగా గతంలోకి పోతోంది.

ఆరు నెలల క్రితం ఓ శనివారం రాత్రి అన్నం తిననని మారం చేస్తున్న చిన్న కూతురికి జాబిల్లిని చూపిస్తూ పెరట్లో అటుఇటు తిప్పతూ అన్నం తినిపిస్తూంది విజయ.

"విజయా... విజ...యా" హడావుడిగా వచ్చాడు శ్రీధర్.

ఏంటని ఆమె అడిగేలోగా "త్వరగా వడ్డించెయ్" అన్నాడు.

"ఒక్క నిమిషం. పాపకి తినిపించి పెడతాను. మధ్యలో ఆపితే మరి తినదు" అంది విజయ.

"అబ్బా! నేను త్వరగా వెళ్ళాలి"

"జానకిని పెట్టమనండి" అంది విజయ.

"అలాగే" అంటూ వెళ్ళినవాడు వెళ్ళినట్టే వెనక్కి తిరిగొచ్చి "తలనొప్పిగా వుందంట. పడుకొంది. అన్నం పెట్టమని నేను అడగలేదు" అన్నాడు.

'అటూ ఇటూ పదిసార్లు తిరిగే బదులు వడ్డించుకోవచ్చుగా. వడ్డించుకోడు. ఈ మధ్య జానకి ఎందుకో దిగులుగా, విసుగ్గా వుంటోంది' అనుకొంటూ పాపకి ఓ చేత్తో తినిపిస్తూనే మరో చేత్తో శ్రీధర్‌కి వడ్డించింది.

త్వరత్వరగా తింటున్న అతనిని చూస్తూ "ఏంటా హడావుడి" అడిగింది విజయ.

"సినిమాకి"

"ఏ సినిమా?"

"ఇన్ డీసెంట్ ప్రొపోజల్"

"అవునా... నేనూ వస్తాను"

"మ...న్నా..."

"ఏం"

"నీకు అసలు ఆ సినిమా గురించి ఏమైనా తెలుసా?"

"మీకేం తెలుసు?"

"హాట్ హాట్ సీన్స్ వున్నాయంట. ఫ్యామిలీ లేడీస్ రాకూడదు" అన్నాడు శ్రీధర్.

"ఫ్యామిలీ జెంట్స్ వెళ్ళొచ్చా" పాపకి మంచినీళ్ళు పడుతూ అడిగింది.

"మగవాళ్ళు ఏమైనా చూడొచ్చు"

"సినిమా చూడటానికి ఆడామగా ఏంటి? నేనూ వస్తాను"

"చూడు విజయా! నీకు బ్లూఫిలిం చూడాలని వుంటే నేను క్యాసెట్స్ తీసుకువస్తాను. ఇంట్లో అందరూ నిద్రపోయాక ఇద్దరం చూద్దాం. అంతేకాని ఇలా థియేటర్స్‌లో కాదు" అన్నాడు శ్రీధర్.

"మీరంతా ఏది చూసి ఆనందిద్దాం అనుకుంటున్నారో దాని కోసం కాదు నేను ఆ సినిమా చూస్తానంటోంది. విలువల వ్యత్యాసం ఏ స్థాయిలో వుందో చూద్దామని" అంది విజయ.

"విలువలు, వ్యత్యాసమూ?! నీ తలకాయ. మజ్జిగ పోయ్" విసుక్కున్నాడు శ్రీధర్.

"మధ్యలో నా తలకాయ్ ఏం చేసింది. సరిగ్గా మాట్లాడటం కూడా రాదు"

"ఏంటీ" గయ్‌మని శ్రీధర్ లేవబోతోంటే బయట నుంచ ఇల్లు ఎగిరిపోయేలా అరుపులు వినిపించాయ్.

విజయ చప్పున బయటకి వచ్చింది. వెనకే శ్రీధరూ వచ్చాడు.

పక్క పోర్షనులో అద్దెకి వుంటున్నవాళ్ళపై కేకలేస్తోంది జానకి.

"ఇది ఇల్లనుకుంటున్నారా? సినిమా హాలనుకుంటున్నారా? టి.వి. అంత సౌండ్ పెడతారేంటి? తల బద్ధలైపోతోంటే" అని అరుస్తోంది జానకి.

"ఎన్నిసార్లు చెప్పినా వాళ్ళకి లెక్కలేదన్నయ్యా. నువ్వేనా చెప్పు" అంది జానకి.

నిజానికి వాళ్ళు అంతగా మందలించాల్సిన స్థాయిలో టి.వి. సౌండ్ పెట్టటం లేదు. కొత్తగా పెళ్ళయిన జంట. అన్యోన్యంగా వుంటున్నారు. ఆర్థికంగా సామాన్యులే కాని నిండైన నవ్వు నవ్వగలిగేవారే.

'తలనొప్పి అని ముసుగుపెట్టి పడుకున్న జానకికి ఇంతలా కేకలేసే ఓపిక ఎలా వచ్చిందో' అనుకొంది విజయ.

"ఎన్నిసార్లు చెప్పాలి మీకు? వారం రోజులు టైమ్ యిస్తున్నాము. ఇల్లు ఖాళీ చేసేయండి" అన్నాడు శ్రీధర్.

విజయకి ఆ అన్నాచెల్లెళ్ళ వరసేం నచ్చలేదు. జానకి ఎందుకలా వాళ్ళపై అయినదానికీ కానిదానికీ గొడవ పెట్టుకుంటోందో విజయకి అర్థంకావటం లేదు.

శ్రీధర్ సినిమాకి వెళ్ళిపోయాడు.

పాపని నిద్రపుచ్చి విజయ జానకి గదిలోకి వచ్చి "అన్నం పెట్టనా" అని అడిగింది.

"వద్దు. ఆకలిగా లేదు" అంది జానకి.

"పాలు ఇవ్వనా"

"వద్దు"

విజయకి జానకి దిగులు ఏంటో అర్థంకాలేదు. ఏదైనా తాగమనో, తినమనో ఎలా బ్రతిమాలాలో తెలియటం లేదు. జానకి భర్తపోయిన కొత్తలో ఏం తినకుండా ఏడుస్తూ పడుకుంటే శ్రీధర్, అతని తల్లి విశాలాక్షి అక్కయ్య, చెల్లెళ్ళూ, తమ్ముడు అంతా బ్రతిమాలి బ్రతిమాలి తినిపించేవారు. విజయకి బ్రతిమాలటం చేతకాక మౌనంగా వుండిపోయేది.

విజయ తిని వంటిల్లు సర్ది హాల్లోకి వచ్చింది. జానకి టి.వి. చూస్తోంది.

"తలనొప్పి తగ్గిందా?" అని అడిగింది విజయ.

"ఆ"

"ఏమైనా తింటావా?"

"వద్దు"



విజయ మరేం మాట్లాడకుండా మధ్యాహ్నం చదువుతూ మధ్యలో ఆపిన 'ముక్తి' నవల తీసుకొని తన గదిలోకి వెళ్ళి మంచంపై పడుకొని చదువుతోంది.

'వదిన ఎంత అదృష్టవంతురాలో. ఏ చికాకులు వుండవు. మంచి భర్త. ఇద్దరు పిల్లలు. వంట చేయటం, పిల్లలని చూసుకోవటం, పుస్తకాలు చదువుకోవటం. మంచి వుద్యోగం. తెలుగు లెక్చరర్. తన జీవితమూ వుంది. ఎందుకూ? పద్ధెనిమి దేళ్ళకి పెళ్ళి అయింది. యాక్సిడెంట్‌లో అతను పోయాడు. ఇంటికి వచ్చింది. ఇంటర్‌మీడియట్‌లో ఆగిపోయిన చదువుని కంటిన్యూ చేయించారు – యింటిల్లిపాదీ. కాలేజ్‌లో కూడా విసుగ్గా అనిపించేది. క్లాసులో తనొక్కదానికే పెళ్ళి అవ్వటం, భర్తపోవటం జరిగింది. ప్రతి అమ్మాయి కళ్ళల్లో, మాటల్లో పెళ్ళి పట్ల ఎన్నెన్నో ఆశలు, కోరికలు. తనని చూసి అంతా జాలిపడేవారు. పంధొమ్మిదేళ్ళకే జీవితం ముగిసిపోయినట్టు మాట్లాడేవారు. ఆవంద్ పోయిన బాధ వుంది. కానీ జీవితం పట్ల ఇష్టమూ వుంది. కాని ఇంట్లోవాళ్ళూ, బయటవాళ్ళూ కూడా చదువుకోవడం కేవలం ఓ వుద్యోగం కోసమన్నట్టు మాట్లాడేవారు. నాకు బాగా చదువుకోవాలని పెళ్ళికి ముందునుంచీ వుండేది.

డిగ్రీ పూర్తికాగానే కిండర్‌గార్డెన్ స్కూల్లో టీచర్ వుద్యోగం వచ్చింది. ఇంకా చదువుకోవాలనే కోరిక వుద్యోగం రాగానే తీరకుండా పోయింది. ఇంక పై చదువులు వద్దనేశారు ఇంట్లో. ఉదయం లేవటం రెడీ సాయంత్రం అయి ఆఫీసుకి వెళ్ళటం, ఇంటికి రావటం, టీ తాగి టి.వి. చూడటం, తినటం,పడుకోవటం.ఇంతేనా జీవితం. తనకంటూ ఓ ఇల్లు లేదు. వేరే వుండటానికి ఇంట్లో ఒప్పుకోరు. ఇది అన్నయ్య ఇల్లు. పిల్లల్ని చూస్తుంటె ఎంతో ముద్దుగా అనిపిస్తారు. తనకే సొంత పిల్లలుంటే? ఎలా వస్తారు? మళ్ళీ పెళ్ళి చేసుకుంటే? ఎవరు చేసుకుంటారు? అసలు పెళ్ళి ఎవరు చేస్తారు?' ఆలోచిస్తూ వదిన గదిలోకి వచ్చింది జానకి.

విజయ పుస్తకం చదువుతూండటం చూసి "ఏం నవలా" అని అడిగింది జానకి.

"ముక్తి" అంది విజయ.

### కాగితాలు

"చిత్తు కాగితాలు ఏరుకుని నేనీ స్థితికి వచ్చాను..." చెప్పాడు తండ్రి గొప్పగా.

"వాటికి బదులు కరెన్సీ కాగితాలు ఏరుకున్నట్లయితే ఇంకా గొప్ప స్థితిలో వుండేవాళ్ళం తెలుసా?" మండిపడ్డాడు కుమారరత్నం.

–పి.వి.రమణకుమార్

"ఎవరికి" చప్పన పైకి అనేసింది జానకి.

విజయ కాస్త పరిశీలనగా జానకి వేపు చూసింది. జానకి ఎందుకిలా ఏమిటోలా వుంటుంది. అడిగితే చెపుతుందా? ఓ వారం ఆగితే? అప్పటికీ ఇదే ధోరణిలో వుంటే అడగొచ్చు.

"ఆకలేయడం లేదూ? కాసిని పాలు తాగు" అంటూ మంచం మీద నుంచి లేచి వెళ్ళి పాలు వెచ్చచేసి తీసుకొచ్చి జానకికి ఇచ్చింది.

పాలు తాగుతూ "ఆ ముక్తి కథ చెప్పు" అంది జానకి.

"చెపితే బాగుండదు. చదువు" అంది విజయ.

ఇదివరలో జానకి పుస్తకాల గురించి అడగడం విజయ చెప్పడం జరిగింది కాని జానకి వాటిని ఎప్పుడూ చదవలేదు.

జానకి గడియారం వేపు చూసింది.

పదకొండు గంటలవుతోంది.

ఈ వేళప్పుడు యింత స్థిమితంగా మాట్లాడుతుంది. అదే అన్నయ్య వుంటే ఈపాటికి ఈ గది తలుపులు మూసుకుపోయి వుండేవి. ఆలోచిస్తూ ఆలోచిస్తూ జానకి కూర్చున్న చోటనే కాస్త వెనక్కి జరిగి పక్కపై వాలింది. జానకి నిద్రలోకి జారుకొంది. విజయ లైటు తీసేసి పక్కపై వాలింది.

సినిమా నుంచి తిరిగి వచ్చిన శ్రీధర్‌ని హాల్లో పడుకోమంది విజయ. శ్రీధర్ కాసేపు పడుకున్నాడు. నిద్రపట్టలేదు. గదిలో నిద్రపోతున్న విజయని నిద్రలేపి హాల్లోకి రమ్మన్నాడు. విజయ గది తలుపు బోల్ట్ పెట్టి హాల్లోకి వచ్చింది.

జానకికి మధ్యలో మెలకువ వచ్చింది. మంచంపై విజయ కనిపించలేదు. గడియారం వేపు చూసింది. రెండున్నర అయింది. వేసివున్న తలుపు వేపు చూస్తూ చిన్నగా నిట్టూర్చింది జానకి.

వైవాహిక జీవితంలో అనుభవించిన దగ్గరితనం గుర్తొచ్చింది. జానకికి మరి నిద్రపట్టలేదు.

తను మళ్ళీ పెళ్ళి చేసుకుంటే? ఇంట్లో ఆ విషయం ఎవ్వరికీ పట్టదేం? ఆలోచనలతో తెల్లారింది. జానకి సోమరిగా మంచంపై పడుకొనే వుంది.

విజయ లేచి ఎప్పటిలా త్వరత్వరగా పనులన్నీ పూర్తిచేసింది. పెద్దపాపని రెడీ చేసి స్కూల్‌కి పంపించింది. చిన్నపాపని రెడీ చేసి తను రెడీ అయి కాలేజీకి బయలుదేరింది. అప్పటికీ జానకి యింకా పక్క మీద నుంచి లేవలేదు. విజయ కాలేజ్‌కి వెళ్ళే ముందు జానకి దగ్గరికి వచ్చి "వంట్లో బాలేకపోతే ఆఫీసుకు వెళ్ళకు" అంది.

"బానే వుంది. వెళతాను" అంది జానకి.

విజయ కాలేజ్‌కి వెళ్ళిపోయింది. జానకి పక్క దిగి ఆఫీసుకు వెళ్ళాలని రెడీ అవుతోంటే కాలింగ్ బెల్ మోగింది. జానకి తలుపు తీసింది.

ఎదురుగా రమేష్. దూరపు బంధువు. వరసకి అత్త కొడుకు.

"ఆఫీసు పనిపై వచ్చాను. విజయక్క ఏది? బావ ఆఫీసుకి వెళ్ళిపోయారా" అంటూ ప్రశ్నలు వేశాడు.

జానకి అన్నిటికీ జవాబులు చెప్పి అతనికి కాఫీ కలిపి యిచ్చింది. స్నానానికి వేడినీళ్ళు అమర్చింది. అతను స్నానం చేసొచ్చాడు.

"అన్నం తినేస్తారా? టిఫిన్ ఏమైనా చేయనా?" అడిగింది.

"అన్నం తినేసి వెళతాను" అన్నాడు.

జానకి వడ్డించింది.

"నువ్వు తినేశావా" డైనింగ్ టేబిల్ దగ్గర కుర్చీని కాస్త బయటికి లాగి కూర్చుంటూ అడిగాడు.

"తినలేదింకా."


"నువ్వూ పెట్టుకో"


"తర్వాత తింటాను"

"తర్వాతెప్పుడు? ఒక్కదానివి ఏం తింటావ్. పెట్టుకో" చనువుగా చెయ్యి పట్టుకులాగాడు.

జానకి వొళ్ళు ఝల్లుమంది.

మౌనంగా వడ్డించుకుంది. రమేష్ తిని ఆఫీసుకి వెళుతూ "సాయంత్రం వచ్చేసరికి ఐదవుతుంది. బావగారు వస్తే చెప్పు" అని వెళ్ళిపోయాడు.



# వరద గోదావరి! వదలకే నాచెయ్యి

కోటానుకోట్ల వాన చినుకుల ధర్మాగ్రహానివి నువ్వు
పాడి పెదవులమీద పారవశ్యాన్ని పూసుకున్నా
మనసుల కెవడో ఇనుపగోచీలు పెదుతున్నా
రెండు మంచాల మధ్య వాణీలగోడ కదుతున్నా
కిష్కింధ వానర సోదరుల్లో ఒకరిని దండవేసి చంపుతున్నా
చూసినా చూడనట్లే తలవాల్చి
సంతలో చిరునవ్వొకటి కొనుక్కొని, చిన్నబుచ్చుకు వెళ్తుంటాను
వరద గోదావరీ! వదలకే నాచెయ్యి

కాయ్యల్ని మోసుకుపోతున్న కల్వరి క్రీస్తువు నువ్వు
భుజమ్మీద పరిచితుడి హస్తం భారమౌతున్నప్పుడు
ప్రేయసి మనసుకన్నా మనీపర్సే మెత్తగా తగుల్తున్నప్పుడు
ప్రతి ఆలింగనానికీ యిద్దరు మనుషుల మధ్యదూరం పదిమైళ్ళవుతున్నప్పుడు
అవిభాజ్య జరాసంధ శరీరాల అర్ధభాగాల్ని విడివిడిగా విసిరేస్తున్నప్పుడు
నెత్తురున్నా లేనట్లే తెల్లబోయి
షోకేసులోని కల్వరొకటి తొడుక్కొని, కుళ్ళుకుంటూ వెళ్తుంటాను
వరద గోదావరీ! వదలకే నాచెయ్యి

కట్టల్ని తెగ్గొట్టే కర్తవ్యానివి నువ్వు
ఒక పెనుగాలికి గడ్డిపోచ పకపకమని నవ్వినవేళ
తలుపుతన్నిన ఆడపిల్ల తనివితీరా ఏడ్చినవేళ
బొటనవేలితో ఆ ప్రియుదు ప్రణయకావ్యం రాసినవేళ
వెదురుబద్దను చిట్టిచేతులు విల్లుగా వంచేసినవేళ
ఊగినా ఊగనట్లే బిర్రబిగిసి
చేతకర్ర పట్టుకుని జారుతూ వెళ్తుంటాను
వరద గోదావరీ! వదలకే నాచెయ్యి

పాతకట్టడాల్ని కూల్చేసే గుడ్డి శాంసన్ ప్రేమవు నువ్వు
నెత్తుటిబొట్లన్నింటినీ యుద్ధభూమి పీల్చుకున్న తర్వాత
స్వయంవరంలో పార్వతులే శివగర్వభంగం చేసిన తర్వాత
శత్రుచర్మం వలిచిన వాడి కాలికి గండపెండేరం తొడిగిన తర్వాత
ఝాన్సీరాణి వీపుచుట్టూ పిల్లపనివాళ్ళ బాహువులు
పెనవేసుకున్న తర్వాత
చరిత్ర ఒక్కపుట కూడా మారనట్లు
బెడ్‌కాఫీ తాగి బేలగా మెట్లు దిగుతుంటానేమో
వరద గోదావరీ! వదలకే నాచెయ్యి

—సతీష్‌చందర్

ఎలామా ఆలశ్యం అయిందని మొత్తానికి ఆఫీసు మాని టి.వి. ముందు కూర్చుంది. అప్పడప్పుడు అప్రయత్నంగా ఆమె చూపులు రమేష్ పట్టుకొన్న చేతి వేపు వాల్తున్నాయి.

వొంటి గంటన్నర అవుతుండగా ఇంటికి వచ్చిన విజయ జావకిని ఇంట్లో చూసి "వొంట్లో బాగోలేదా" అడిగింది.

"బానే వుంది" అంటూ రమేష్ వచ్చిన విషయం చెప్పింది.

వాలుగున్నర అవుతుండగా టి.వి. ముందు నుంచి లేచి ఇంటిలో కాస్త చెల్లాచెదురుగా వున్న వస్తువులన్నీ ఎక్కడి వక్కడ సర్దింది. స్నానం చేసి స్టార్చ్ పెట్టిన కాటవ్ చీరని నీట్‌గా కట్టుకొని, ముఖానికి పల్చగా పౌడర్ రాసుకొని, బొట్టు, కాటుక పెట్టుకొంది. అద్దంలో ముఖాన్ని రెండు మూడు సార్లు చూసుకొని వచ్చి టి.వి. ముందు కూర్చుంది కానీ, ఆమె చూపులు వీధి గుమ్మానికి అతుక్కుపోయాయి.

శ్రీధర్ యింటికి వచ్చాడు. విజయ అతనికి కాఫీ అందిస్తూ రమేష్ వచ్చిన విషయం చెప్పింది.

ఆరున్నరకి రమేష్ వచ్చాడు. జావకి మంచినీళ్ళు అందించింది. కాఫీ ఇచ్చింది. రమేష్, శ్రీధర్ కబుర్లలోపడ్డారు. భోజవాల వేళప్పుడు విజయ శ్రీధర్‌కి, రమేష్‌కి ముందు వడ్డించింది.

తమని వాళ్ళతో కూర్చోమని రమేష్ అడుగుతాడేమోనని ఆశపడిన జావకికి నిరాశే మిగిలింది.

రాత్రి పది అవుతోంటే శ్రీధర్ రమేష్‌ని "పడుకుంటావా?" అడిగాడు.

"ఆ" అన్నాడు రమేష్.

అంతా నిద్రపోయినా జావకికి నిద్రపట్టలేదు. ఏదో ఒక సమయంలో దొంగపిల్లిలా రమేష్ తన గదిలోకి వస్తాడేమో, నిద్రపోయావనుకొని బుగ్గపై చిన్నగా ముద్దు పెడతాడేమో – వస్తాడా... యిస్తాడా... ఆలోచనలు – ఊహలతో తెల్లారగట్ట నిద్రలోకి జారుకొంది జావకి.

రెండు రోజులు గడిచాయి. జావకి రమేష్‌తో చనువుగా మాట్లాడడం, చేరువగా తిరగడం శ్రీధర్ గమనించాడు. జావకిపై కోపం వచ్చింది. ఎలా వారించాలో తెలీలేదు.

"రమేష్‌తో చనువుగా వుండొద్దని జావకికి చెప్పు" అని విజయతో చెప్పాడు శ్రీధర్.

"మీదంతా చాదస్తం. మాట్లాడితేనే తప్పా" అని విసుక్కుంది విజయ.

"నీదంతా బరితెగించినతనం. నీతో చెప్పటమే తప్పు" ఆమె కంటె పదిరెట్లు విసుక్కున్నాడు శ్రీధర్.

మర్నాడు సాయంత్రం శ్రీధర్ యింటికి వచ్చేసరికి జావకి, రమేష్ క్యారమ్స్ ఆడుతున్నారు.

శ్రీధర్‌కి విజయ మీద గొప్ప కోపం వచ్చేసింది.

విజయా... విజయా అరుస్తూ వంటింటి వేపు వెళ్ళాడు. పెరట్లో పిండి రుబ్బుతూ విజయ కనిపించింది.

"ఎప్పుడూ వంటింట్లోనో, పెరట్లోనో తగలడతావేం. కాస్త ఇంటినీ, ఇంట్లోని మనుష్యుల్నీ పట్టించుకునేదేమైనా వుందా?" అని అరిచాడు.

"మిక్సీలో వేసిన పప్పుతో చేసిన ఇడ్లీలు మీకు ఇష్టం వుండవుగా. రోటి పచ్చళ్ళు తప్ప తినరుగా. వంటింట్లోనో, పెరట్లోనో కాక ఈ పనులన్నీ ఎక్కడ చేస్తాం. సరేకాని ఎందుకలా అరుస్తున్నారు?" పప్పు రుబ్బుతూనే అడిగింది విజయ.

"వాళ్ళిద్దరూ క్యారమ్స్ ఆడుతున్నారు"

"ఎవరిద్దరూ?"

"జావకి, రమేష్"

"ఆడనివ్వండి"

"నీకు ఆటలాగుంది. ఏమైనా అయితే ఎంత కష్టం"

"ఏమవుతుంది?"

"జరగకూడనిదేదైనా జరిగితే..."

రుబ్బిన పిండిని గిన్నెలోకి తీస్తూ "జావకికి ఇష్టమయితే మళ్ళీ పెళ్ళి చేస్తే" అంది విజయ.

"మళ్ళీ పెళ్ళా? ఎవరు చేసుకుంటారు. అన్నీ వున్నవాళ్ళకి ఒక్క పెళ్ళి కావటమే కష్టంగా వుంటే, భర్తపోయిన తనని ఎవరు చేసుకుంటారు? మొదటి పెళ్ళికి ఇచ్చిన కట్నం వాళ్ళు తిరిగి ఇవ్వలేదు. బోల్డంత డబ్బు ఖర్చుచేశాం. జావకికే తిరిగి పెళ్ళికని ఖర్చు చేసే స్థితిలో వున్నామా? ఇంకా పెళ్ళి కావలసిన చెల్లెళ్ళు ఇద్దరున్నారు కదా. నువ్విలా లేనిపోని ఆలోచనలు చేయకు. కాస్త జావకిని కనిపెట్టుకుని వుండు" అని శ్రీధర్ ఇంట్లోకి వెళ్ళి "పాపతో కాస్త హోమ్‌వర్క్ చేయించమంది మీ వదిన. తనకి ఇంకా పని తెమలలేదంట" అన్నాడు జావకితో.

ఎప్పుడూ పాపతో హోమ్‌వర్క్ విజయే చేయిస్తుంది. ఇవాళ కొత్తగాల శ్రీధర్ అలా చెపుతూంటే జావకికి కాస్త ఆశ్చర్యం వేసింది.

"వదిన చెప్పిందా" అని అడిగింది.

"ఆ"

"అదేంటి ఇందాకే పాపతో హోమ్‌వర్క్ చేయించేసింది కదా" అని అంది జావకి.

శ్రీధర్‌కి చిర్రెత్తుకొచ్చింది.

"ఏమో నాకేం తెలుసు. పోయి ఆవిడనే అడుగు" అన్నాడు.

జావకికి తప్పనిసరిగా బోర్డ్ ముందు మంచి లేవాల్సి వచ్చింది. వంటింటి గుమ్మం దగ్గర నిలబడి "ఏమైనా పమందా వదినా" అని అడిగింది.

మినపపిండిల్లో రవ్వ కలుపుతున్న విజయ తల తిప్పి చూసి "ఏం లేదు. ఎవరు గెలిచారు" అని వవ్వుతూ అడిగింది.

జావకికి అన్నయ్య తనని కావాలనే అక్కడ మంచి పంపించివేశాడని అర్థం అయింది.

తిరిగి హాల్లోకి వెళ్ళి ఆడే ధైర్యం చేయలేకపోయింది.

భోజవాలు చేసి అంతా పడుకున్నారు. పక్కమీదైతే వాలింది కాని జావకికి నిద్ర రావటం లేదు.

మగవాళ్ళతో కాస్త చనువుగా మాట్లాడడం కూడా అన్నయ్య భరించలేదు. ఇంతకు ముందు ఇంట్లో అందరికీ తెలిసిన అన్నయ్యకి స్నేహితులు ఎవరైనా వచ్చినప్పుడు మాట్లాడుతున్నప్పుడు కూడా అన్నయ్య ఇలాగే పంపించివేశాడు. ఏమనుకుంటున్నాడు. ఎప్పుడూ కాపలా కాస్తున్నట్టే వుంటాడు. ఇంతేనా జీవితమంతా? చదువు, ఉద్యోగం, సంపాదన ఇంతేనా బ్రతుకంటే. కాదు. వీటన్నిటి మంచి భౌతిక జీవితం సుఖంగానే సాగుతోంది. కాని మనసులోని ఆనంద విషాదాలకి, అనుభూతి నిండిన అనుభవాలకి హేతువు ఏదో వుంటుంది కదా. అదే కావలసింది. ఇంట్లోవాళ్ళు చేసిన పెళ్ళి, తప్పనిసరి పరిస్థితిలో చదివించిన చదువు, దొరికింది కదాని చేయిస్తున్న వుద్యోగం ఏదీ తనలోని ఇష్టాలకి రూపం కాదు. తన ఇష్టాలకి-కోరికలకి చోటు లేదా ఈ జీవితంలో? మనసూ-శరీరమూ కోరుకునే వాటికి స్థానం లేదా?

అలికిడి అయితే తల తిప్పి చూసింది జావకి. గుమ్మం దగ్గర శ్రీధర్. ఆమె గదిలోనే వుండడం చూసి తిరిగి తన గదిలోకి వెళ్ళి పడుకున్నాడు.

అప్పుడొచ్చింది జావకికి దుఃఖం.

ఎందుకింత కాపలా? ఇంతేనా ఎప్పుడూ? ఈ కాపలా తప్పదా?

'విజయా'... నిద్రపోతున్న విజయని లేపాడు శ్రీధర్.

"ఏంటండి?"

"జావకి గదిలో పడుకో."

"ఏంటి?"

"జావకి ఏం చేస్తూందో ఇప్పుడే చూసొచ్చాను. నిద్రపోతోంది. ఎందుకైనా మంచిది నువ్వెళ్ళి అక్కడే పడుకో" అన్నాడు.

ఏం మనిషి? మనిషంత మనిషికి కాపలా ఏంటి? రోజు రోజుకి మతిపోతున్నట్టుంది. శ్రీధర్ తండ్రిదీ ఇదే బుద్ధి. ఎప్పుడూ కాపలా కాస్తున్నట్టే వుంటారు.

"చూడండి. జావకి చిన్న పిల్లేం కాదు. తన జీవితాన్ని తాను నిర్ణయించుకోగలదు. నా కాపలా, మీ పహారా ఏం అక్కరలేదు" అంటూ అటు తిరిగి పడుకొంది.

శ్రీధర్ శాంతంగా వుండలేక తిరిగి వెళ్ళి జావకిని చూసొచ్చాడు.

రెండు రోజుల తరువాత రమేష్ వెళ్ళిపోయాడు. జావకి ఉత్సాహం అణగారిపోయింది.

పాపకి చదువు చెవుతోంది విజయ. వీథిలోంచి కేకలు. విజయ బయటకి వచ్చింది. పక్కవాళ్ళతో టి.వి. సౌండ్

## వరదలో ఊరు

పల్లె ఇప్పుడు
అమ్మరొమ్ముమీద ఆదమరిచిన పసిబిడ్డకాదు-
వరద పద్మవ్యూహంలో చిక్కుకున్న
ఏకవీరుడు!
వరాల వానలో
కేపిటలిస్టుకొండలు తలారాస్నానం చేశాయి.
ఆ పాషాణరాసుల్ని 'పునీతం' చేశాకనే
షేర్ల వరద పోటెత్తుతోంది.
అడవిలోని వృక్షాలూ, చిరుమొక్కలూ
వేళ్ళతో సహా పునాదుల్ని పెకలించుకుని
ఆశగా కొట్టుకుపోతున్నాయి.
పిచ్చివాడి పూనకంలా వరద!

వరద నీటిలో అత్యాశా విచ్చుకత్తులు!
విశ్వాసమాగాణి కోసుకుపోతోంది.
వరదను శ్వాసించలేని హృదయం-
వలలో చిక్కిన చేపపిల్ల!
వరదను విశ్వసించని వివేకం-
ఓటమినంగీకరించని కత్తిపడవ!
ఈ వరద సత్యంకాదు,
ఈ వరద నిత్యం కాదు-
వరద వెళ్ళాక బతుకుచేనులో మిగిలేది-
ఒండ్రుకాదు, ఇసుక మేటలు!

—పి.స్వర్ణకుమారి

ఎక్కువగా వుందని గొడవ పెట్టుకుంటోంది జావకి.

వారం రోజులుగా లేని గొడవ తిరిగి మొదలు. శ్రీధరూ నోరు పారేసుకుంటున్నాడు.

విజయ నిట్టూర్చింది.

వాళ్ళు యిల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయారు. కొత్తవాళ్ళు వచ్చారు. వాళ్ళకి ఇద్దరు అబ్బాయిలు. పెద్దబ్బాయికి పెళ్ళయి రెండేళ్ళు అయిందంట. శ్రీకాకుళంలో వుంటున్నాడు. రెండో అబ్బాయి బి.ఇ. చదువుతున్నాడు. అమ్మాయి బి.యస్సీ. చదువుతోంది.

రెండో అబ్బాయి మాధవ్‌కి జావకికి మాట కలిసింది. చూపు కలిసింది. అవకాశం దొరికినప్పుడంతా మధ్యాహ్నం వేళ జావకి స్కూల్ నుంచి రాగానే కలుసుకొంటున్నారు ఇంట్లోనే. జావకికి ఈ స్నేహం - దగ్గరితనం ఎంతో సంతోషాన్ని, మరెంతో ఉత్సాహాన్ని కలిగించాయి.

దసరా సెలవలకి శ్రీధర్ తల్లిదండ్రులు, చెల్లెళ్ళు, తమ్ముళ్ళు

### కలమా? కులమా?

గుర్రం జాషువాగారొకసారి గాంధిజీ దర్శనం కోసం వార్ధా వెళ్ళారట. అక్కడ ఒక రాజకీయ నాయకుడు జర్మన్ పండితునికి జాషువాగారిని ఇలా పరిచయం చేశారట.

"దిసీజ్ ఎ క్రిష్టియన్ పొయట్"

'పొయట్' అని కాక, 'క్రిష్టియన్ పొయట్' అని పరిచయం చేసినందుకు ఆ జర్మన్ పండితుడు ఈ ఇండియన్ రాజకీయ నాయకుడివైపు ఆశ్చర్యంతో చూశాడట.

'మరపురాని మనీషి' నుంచీ

వచ్చారు. ఇల్లంతా సందడిగా వుంది. విజయకి సెలవలు వుండడంతో ఇంతమందికి వండిపెట్టడానికి కాస్త తీరికా చిక్కింది. వీళ్ళంతా వచ్చిన రెండు మూడు రోజులు జావకి బాగానే వుంది. నాలుగో రోజు నుంచి ఆమెలో విసుగూ, చికాకు. వీళ్ళంతా వుండడం వలన మధ్యాహ్నం వేళ మాధవ్‌ని కలవడానికి వీలుకావడం లేదు. మరో రెండు రోజులు గడిచేసరికి అతనితో మాట్లాడకుండా వుండలేని స్థితిలో, జావకి రాత్రి అంతా నిద్రపోయాక మెల్లగా పెరటి తలుపు తీసుకొని వెళ్ళింది. ముందుగా అనుకున్న ప్రకారం మాధవ్ ఆమె కోసం నూతి చప్టా దగ్గర ఎదురుచూస్తున్నాడు. ఓ మూలకి కూర్చుని కబుర్లు చెప్పకున్నారు. ఇలా రెండు రోజులు గడిచాయి.

ఓ రోజు రాత్రి నిద్ర మధ్యలో మెలకువ వచ్చిన విశాలాక్షికి పక్క మీద కూతురు కనిపించలేదు. బాత్రూమ్‌కి వెళ్ళి వుంటుందేమోననుకొంది. ఐదు నిమిషాలు గడిచాయి. అయినా జావకి రాలేదు. పక్క మీద నుంచి లేచి చూస్తే బాత్రూమ్‌లో దీపం వెలగడం లేదు. హాల్లోకి వచ్చింది. అక్కడా లేదు. హాల్లో నిద్రపోతున్న జావకి ఇద్దరు తమ్ముళ్ళూ, తండ్రి అలికిడికి మేలుకున్నారు.

జావకి పక్క మీద లేదు. వీధి తలుపు వేసుంది. 'ఏమయింది?' ఆత్రుతగా శ్రీధర్ గది తలుపు తట్టారు. శ్రీధర్, విజయా లేచారు. శ్రీధర్ వంటింట్లోకి వెళ్ళాడు. పెరటి తలుపు గడి తీసుంది. తలుపు తీశాడు.

ఇంటివేపు వస్తూ మాధవ్, జావకి. దగ్గరగా, చాలా దగ్గరగా. జావకి భుజాల చుట్టూ మాధవ్ చేతులు.

అటు వాళ్ళిద్దరూ... ఇటు వీళ్ళంతా శిలాప్రతిమలయ్యారు.

అందర్లోకీ ముందు శ్రీధర్ తేరుకొని విసురుగా జావకి వేపు వెళ్ళి ఆ చెంపా ఈ చెంపా ఎడాపెడా వాయించేశాడు. విజయ చప్పన ముందుకు వెళ్ళి "ఏంటిది? మీకేమైనా మతిపోయిందా" అంటూ శ్రీధర్ చేతుల్లోంచి జావకిని విడిపించింది.

"అసలు నిన్ను అనాలి. ఏం చేస్తున్నావ్? నీకు ఇంట్లో

అప్పలు బాధ్యత లేదు" అంటూ విజయ జుట్టు గుప్పిట బిగించి తల వంచి వీపుపై పిడికిలి బిగించి ధవ్‌ధవ్‌మని గుద్దాడు.

"ముదనష్టపుదావా" అంటూ విశాలాక్షి వెక్కెక్కి ఏడవటం మొదలు పెట్టింది.

తమ్ముళ్ళ చూపుల్లో అసహ్యం. వోటికి హద్దూపద్దూ లేకుండా విజయని, జావకిని కలిపి తిడుతున్నాడు శ్రీధర్ తండ్రి రామవాథం.

మాధవ్ కాస్త తేరుకొని ఇంటి వేపు వెళుతూంటే ఈ అరుపులకి మేలుకున్న అతని తల్లిదండ్రులు, చెల్లెలు బయటికి వచ్చారు.

"అద్దెకి వున్నవాళ్ళు ఇలాగేవా ప్రవర్తించేది. మర్యాదస్థులు అనుకొన్నాను" వాళ్ళపై విరుచుకుపడ్డాడు శ్రీధర్.

పరిస్థితి ఏమిటో అర్థంకాని మాధవ్ తల్లిదండ్రులు శ్రీధర్ కేకలకి ముందు తెల్లబోయారు. అంతలోవే తేరుకొని "విషయం ఏమిటో చెప్పకుండా ఎందుకలా నోరు పారేసుకుంటారు" అంది మాధవ్ తల్లి వర్ధని.

"ఆడపిల్లలతో ఇలావేవా ప్రవర్తించేది" అన్నాడు శ్రీధర్.

"మొగుడుపోయినవాళ్ళ వెంట పడాల్సిన అవసరం వా కొడుకుకేం లేదు. ముందు మీ అమ్మాయిని అదుపాజ్ఞల్లో పెట్టుకోండి" అన్నాడు మాధవ్ తండ్రి.

విజయకి ఎవ్వరి తరహా వచ్చలేదు. ఇంకా యిలాగే వురుకుంటే అందరూ జావకిని మాటలతో, చూపులతో చంపేస్తారనిపించింది.

"జావకీ! వడమ్మా లోపలికి. మాధవ్ మీరు కూడా వెళ్ళండి. వడండి అంతా. రేపొద్దున్న మాట్లాడుకోవచ్చు. పదండత్తయ్యా" అంటూ జావకిని బలవంతంగా లోపలికి తీసుకువెళ్ళింది విజయ.

ఓ గ్లాసు మంచినీళ్ళు జావకితో తాగించి "పడుకో. వాళ్ళ మాటలేం పట్టించుకోకు" అని జావకి గదిలోంచి బయటకి వచ్చింది.

అప్పటికి జావకి తండ్రి, తమ్ముళ్ళు హాల్లో వారి వారి పక్కలపై వాలారు. శ్రీధర్ గదిలోకి వెళ్ళిపోయాడు. విశాలాక్షి గోడకి ఆనుకొని నేల మీద కాళ్ళు చాపుకొని కూర్చుని ఏడుస్తూనే వుంది.

"అత్తయ్యా! ఎందుకలా బాధపడతారు. వెళ్ళి పడుకోండి" అంది విజయ.

"నీకేం తల్లీ. ఎన్నైనా చెపుతావ్? కన్నకూతురైతే యిలాగే మాట్లాడతావా? సొంత చెల్లెలైతే యిలావే పట్టించుకోకుండా వదిలేస్తావా?" విజయని దులిపేసింది విశాలాక్షి.

విజయ ఆమెకి ఏం సమాధావం చెప్పకుండా తన గదిలోకి వెళ్ళిపోయింది.

"అసలు... ఇదంతా నీ వల్లవే. అప్పలు కనిపెట్టుకోకుండా ఆ పిల్లని గాలికి వదిలేశావ్. నీకు అసలు బుద్ధుందా?" కోపంగా అరిచాడు శ్రీధర్.

"ఏంటి నా వల్ల జరిగింది? బుద్ధా!? బుద్దేంటి? జావకి చేసిందంతా బుద్ధిలేని, సిగ్గులేని పనైతే మీరంతా బుద్ధిలేనివాళ్ళే! సిగ్గులేని వాళ్ళే! పెళ్ళయిన కొత్తలో ఆషాఢమని మావాళ్ళు నన్ను యింటికి తీసుకువెళితే మీరు ఈ పద్ధతులని ఎంతగా విసుక్కున్నారు. పురిటికి పుట్టింటికి వెళ్ళినప్పడల్లా మీరు నన్ను మిస్ అవుతున్నానని గోల చేయలేదా? ఈ రోజుకి కూడా మీకు అన్ని సుఖాలూ కావాలి. అవి ఏవీ జావకికి అక్కరలేదా?" అవడిగింది విజయ.

"తవకేం తక్కువ చేశాం? చదివించాం. అందరిలా బొట్టూ, కాటుక పెట్టుకోమన్నాం. తినమన్నాం. ఉద్యోగం చేయొద్దన్నామా" అడిగాడు శ్రీధర్.

"ఎందుకు చదివించారు? ఆ మాత్రమేవా చదువుకోకపోతే ఉద్యోగం రాదని. తవకంటూ ఓ సంపాదన లేకపోతే తన బాధ్యత మీమీద పడుతుందని. బొట్టు, రంగు బట్టలు, పువ్వులు ఇవన్నీ ఇప్పుడు చాలామంది ఆమోదిస్తున్నారని నువ్వూ ఆమోదించావు. అంతే. జావకికి ఏం కావాలో, ఆమె మనసూ, శరీరమూ ఏం కావాలనుకుంటున్నాయో అవి ఆమె పొందకుండా మీరంతా ఎందుకు కాపలా కాస్తున్నారు? పైగా మళ్ళీ పెళ్ళి చేయడానికి డబ్బులు లేవంటున్నారు" అంది జావకి.

"పెళ్ళి..." శ్రీధర్ ఏదో చెప్పబోతుండగా గది బయట మంచి కేకలు వినిపించడంతో శ్రీధర్, విజయ ఒక్క వుదుటున బయటికి వెళ్ళారు.

వంటింట్లో లుంగలు చుట్టుకుపోయి గిలగిలా కొట్టుకుంటుంది జావకి. చుట్టూ అంతా భయంతో, ఆందోళనతో అరుస్తున్నారు. శ్రీధరూ భయంతో బిగుసుకుపోయాడు.


ESTD: 1964


SREE GOLD COVERING WORKS · SREE · MACHILIPATNAM-1 · DURABLE FOR SEVERAL YEARS

30 YEARS SERVICE

PHONES: OFFICE: 2785
RESI:2235

30 సంవత్సరాలుగా మీ ఆదరణ పొందిన సంస్థ

శ్రీ నగలు



శ్రీ గోల్డు కవరింగ్ వర్క్స్®
P.B.No:35, శ్రీ మహల్, మచిలీపట్నం-2 (A.P.)

మా సేల్స్ బ్రాంచీలు:

(1) స్టాల్ నెం.2, పట్టాభి మార్కెట్, మచిలీపట్నం (2) శేషయ్య స్ట్రీట్, విజయవాడ-1 (3) 17/317, ట్రంక్‌రోడ్, నెల్లూరు (4) 141, జి.కార్ స్ట్రీట్, తిరుపతి, ఫోన్: 22085 (5) 50, గాంధీరోడ్, తిరుపతి (6) రామర్ కోయిల్ స్ట్రీట్, చిత్తూరు (7) 14/43, సుభాష్ రోడ్, అనంతపురం (8) మద్రాసు రోడ్, కడప (9) నెం.14, మునిసిపల్ బిల్డింగ్స్, కర్నూలు (10) నెం. 212, బి1, నాగులకుంట రోడ్, నంద్యాల (11) 181, బసవన్న దేవాలయం వీధి, అవెన్యూ రోడ్ క్రాస్, బెంగుళూరు-53, ఫోన్: 266410 (12) గాంధీ బజార్, బెంగుళూరు-4 (13) 86, జయంతి బిల్డింగ్స్, అవెన్యూ రోడ్, బెంగుళూరు-2, ఫోన్:210080 (14) 77-1, కల్యాణ్ బిల్డింగ్స్, బాలేపేట, బెంగుళూరు-53 (15) గాంధీ బజార్, షిమోగా.

1. డీలరు షిప్పు ఇవ్వబడును.

2. అన్ని ముఖ్యపట్టణములలో మా డీలర్లు కలరు.

"మీరంతా తప్పుకోండి. హాస్పటల్‌కి తీసుకువెళదాం త్వరగా వెళ్ళి ఓ రిక్షా తీసుకురండి" శ్రీధర్‌ని తొందరచేసింది విజయ.

శ్రీధర్ వణికే పాదాలతోనే స్కూటర్ స్టార్ట్ చేశాడు. నిద్ర పోతోన్న రిక్షావాడిని లేపి తీసుకొచ్చి జానకిని హాస్పటల్లో చేర్పించారు.

మింగిన పురుగుల మందు జానకి ప్రాణాలని తీయక ముందే ఆసుపత్రికి చేర్చారు.

మర్నాడు మధ్యాహ్నమయ్యేసరికి పరిచయస్థులకి, స్నేహితులకి, అందరికీ జానకి ఆత్మహత్యాప్రయత్నం తెలిసిపోయింది.

కారణం ఏమిటో ఇంట్లోవాళ్ళు చెప్పనూ లేదు, వాళ్ళు గట్టిగా అడగనూ లేదు. కానీ అందరూ దాదాపు ఒకే కారణాన్ని చెప్పుకున్నారు వేరు వేరు స్వరాలతో.

ఎవడినో ప్రేమించిందంట. కుర్రాడు మోసం చేశాడంట. నెల తప్పిందంట. ఇంట్లో తెలిసిందంట. అన్నీ యిలాంటివే!

'ఇంట్లోవాళ్ళూ, బయటవాళ్ళూ అంతా ఏకమై అంతలా గుండెలు బాదుకునేంత చేయరాని పనా జానకి చేసింది' అని ఆలోచిస్తూ హాస్పటల్లో అడుగుపెట్టింది విజయ.

విజయ వచ్చాక అంతవరకు జానకి దగ్గర వున్న విశాలాక్షి ఇంటికి బయలుదేరింది.

జానకితో బలవంతంగా అన్నం తినిపించింది విజయ. పక్కకి తిరిగి ఏడుస్తున్న జానకిని చూసి "ఛా. వూరుకో" అంది విజయ.

"ఎలా వదినా? ఎలా? రేపు డిశ్చార్జ్ చేస్తారంట. నా ముఖం అందరికీ ఎలా చూపించను" వెక్కుతూ అడిగింది జానకి.

> **పెద్ద**
>
> "మీరిద్దరూ కవలలు కదా, ఇంతకీ మీలో ఎవరు పెద్ద?"
>
> "మా ఇద్దరికీ ఒకేరోజు పెళ్ళయింది సార్. కాకపోతే మాలో ముందు ఎవరికి పిల్లలు పుడితే వారు పెద్దగా నిర్ణయించుకుంటాం."
>
> –పి.వి.రమణకుమార్

"అందరిలా నువ్వూ - నువ్వు చేసింది తప్పని నమ్ముతున్నావా?" అడిగింది విజయ.

జానకి ఒక్క క్షణం మౌనంగా వుండి తర్వాత మెల్లగా "ముందు నాకేం అనిపించలేదు. అందరూ నానా రకాలుగా తిడుతుంటే సిగ్గుగా అనిపిస్తోంది" అంది.

"నువ్వు అలా సిగ్గుపడే పనేం చేయలేదు. నువ్విలా అధైర్యపడకూడదు. ఎప్పటిలానే వుండాలి" అంది విజయ.

"నన్ను పెళ్ళి చేసుకోమని మాధవ్‌ని ఒప్పించాలని ప్రయత్నిస్తున్నారంట. ఇందాక అమ్మ చెప్పింది. మా ఇద్దరి మధ్యా పెళ్ళి మాటలు, ఒప్పందాలు ఏం లేవు. అటువంటి ప్రయత్నాలేం వద్దని చెప్పు" అంది జానకి.

"సరే" అంది విజయ.

జానకి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన రెండు రోజుల తరువాత జానకిని వుద్యోగం మానిపించి తనతో ఇంటికి తీసుకు వెళ్ళిపోతామన్నారు తల్లిదండ్రులు.

"అదే మంచిది. ఇక్కడుంటే తిరిగి ఏ పిచ్చి పని చేస్తుందో? ఇప్పటికే నలుగురిలో తలెత్తుకు తిరగలేక చస్తున్నాను? నా ఇంట్లో వుంటే బాధ్యత తీసుకోవాలి. ఇలాంటి వాళ్ళతో కష్టం" అన్నాడు శ్రీధర్.

విజయ మౌనంగా జానకి వేపే చూస్తోంది.

శ్రీధర్‌తో "మధ్యాహ్నం బండికి వెళతాం" అని "నీ బట్టలు సర్దుకో" అంది జానకితో విశాలాక్షి.

జానకి తన గదిలోకి వెళ్ళి పర్సుతో తిరిగొచ్చి చెప్పులు వేసుకుంటూ "వదినా, వెళ్ళొస్తా" అంది.

"ఎక్కడికి?" ఆశ్చర్యంగా అడిగాడు శ్రీధర్.

"స్కూల్‌కి."

"వద్దన్నాంగా" అంది విశాలాక్షి.

"నేను ఏ వూరూ రాను. ఇక్కడుంటే మీ పరువు పోతుందంటున్నారుగా. నా బాధ్యత కూడా ఎవ్వరూ తీసుకోనక్కరలేదు. వేరే ఇల్లు తీసుకుని వెళ్ళిపోతాను" అని అంటూ విజయ దగ్గరకి వచ్చి "వెళ్ళొస్తా" అంది జానకి.

మెరిసే కళ్ళతో జానకిని ఆప్యాయంగా దగ్గరకి తీసుకుని చిన్నగా నవ్వింది విజయ.

తేలికపడ్డ మనసుతో బయటకి నడిచింది జానకి.


## మేమంటే ఎంతోమంది ఉన్నత ఆదాయవర్గాలవారికి గిట్టదు ఎందుకని?

మా సంస్థపేరు చెప్పినా, మా కార్యకలాపాల మాట ఎత్తినా కొందరు ఉన్నత ఆదాయవర్గాలవారు చికాకుపడతారు, చిర్రెత్తుతారు ఎందుకని? అంతటి అపరాధం మేం ఏం చేశామని? ఒక్కటి మాత్రం నిజం సునాయాసంగా మధ్యతరగతి వర్గాలను వలలో వేసుకుంటు వేలకు వేలు నెలనెల అద్దెరూపంలో లాగుతుంటే మేం అడ్డుపడుతున్నారు. నిజమే మరి అయాచితంగా వచ్చే డబ్బును అడ్డుకుంటె ఎవరికైనా సరే కోపం రాదా పాపం!

హైదరాబాదు మహానగరంలో దాదాపు 90 శాతం మధ్యతరగతి వర్గీయులు అద్దె ఇళ్ళపైనే ఆధారపడి వున్నారు. వారి ఆర్థిక అశక్తతను ఆసరాగా తీసుకుని కొందరు లెక్కకు మిక్కిలిగా అద్దె వసూలు చేస్తూ నానా ఇబ్బందులపాలు చేస్తూ, చాలీచాలని వసతికి వందల రూపాయిలు నెలసరి వసూలు చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఈ తరుణంలో మధ్యతరగతి ఆశాజ్యోతిగా వెలసిన ఇంజనీర్స్ సిండికేట్ (జనప్రియ) సంస్థ గత దశాబ్దకాలం నుండి అడుగడుగునా పనిచేసే కార్యదీక్షాదక్షులైన ఇంజనీర్లను కూడగట్టుకుని గృహనిర్మాణ రంగంలో అవిశ్రాంతంగా కృషిచేస్తూ "అద్దె ఇల్లు ఎందుకు దండగ ఇంజనీర్స్ సిండికేట్ ఉండగ" అని చెప్తూ "మధ్యతరగతివారికి ఆశ్రయం ఇంజనీర్స్ సిండికేట్‌వారి ఆశయం" అని ప్రతినవూని ఆ వర్గాల వెన్నుతట్టి నెలనెల అద్దింటికి చెల్లించే మొత్తాన్ని చెల్లిస్తే చాలు సొంతింటివారు కావచ్చు అన్న సూత్రాన్ని బోధిస్తూ ఈ సూత్రానికి ఆచరణ రూపంగా ఇంజనీర్స్ సిండికేట్ (జనప్రియ), వనస్థలిపురం, సరూర్‌నగర్, మియాపూర్, మెహిదీపట్నంలో అనేక ఇళ్ళు నిర్మించి ఇచ్చి, ఇప్పుడు సరూర్‌నగర్ (బృందావన్ కాలనీ), మియాపూర్, ఆర్.కె. పురం, ఎల్.బి.నగర్‌లో ఇళ్ళు నిర్మిస్తున్నది. ఈ వందలాది నిర్మాణాన్నీ సంస్థలో వివిధ స్థాయిలో అడుగడుగున పనిచేసే అనుభవజ్ఞులైన యువ ఇంజనీర్ల దీక్షాదక్షతలకు నిదర్శనంగా నిలిచాయి. దశాబ్దకాలం గృహనిర్మాణంలో అనన్య సామాన్యమైన అనుభవం కలిగి ఇంజనీరింగ్ పట్టభద్రుడైన సంస్థ అధినేత శ్రీ కె.రవీందర్‌రెడ్డి సారథ్యంలో పనిచేస్తున్న వీరు ఇలాంటి ఎన్నో సవాళ్ళను సునాయాసంగా ఎదుర్కొని మధ్యతరగతి వర్గాల మన్ననలను, రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా స్వర్ణపతకాన్ని, సకల సన్మానాలను అందుకున్నారు. హెచ్చు టర్నోవరు తక్కువ లాభం సూత్రం ఆసరాగా స్వంత సిమెంట్, డోర్ విండో ఫ్రేమ్స్, హాలో బ్లాక్స్, మొజాయిక్ టైల్స్ యూనిట్లు కలిగిన ఇంజనీర్స్ సిండికేట్ (జనప్రియ) ఇతర స్టీలు, వగైరా నిర్మాణ సామగ్రిని అమ్మకందారుల నుండి టోకున కొని హెచ్చు డిస్కౌంట్ పొంది ఆ మిగులును కూడా తమ ఇళ్ళ కొనుగోలుదారులకు అందజేస్తూ అతి తక్కువ ధరకు అందమైన ఇళ్ళను అందిస్తున్న ఇంజనీర్స్ సిండికేట్ (జనప్రియ) ఇప్పుడు నాచారం వద్దగల మల్లాపూర్‌లో 500 డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్స్ నిర్మిస్తున్నది. కేవలం రూ. 1,00,000ల నుండి 1,45,000 లకే ఈ ఫ్లాట్స్‌ను అందిస్తున్నది. పటిష్టమైన పునాదులపై నిలిచిన ఇంజనీర్స్ సిండికేట్ (జనప్రియ) నాణ్యమైన నవ్య నిర్మాణాలను ఇంత తక్కువ ధరకే అందిస్తుంటే ఇక అద్దె ఇళ్ళలో మగ్గాల్సిన ఖర్మ ఎవరికేం పట్టింది. ఇక ఇంటింటికి టులెట్‌బోర్డు కట్టాల్సిన రోజులు దగ్గరపడుతున్నాయి. ఇందుకేనేమో ఈ ఇంటి యజమానుల గగ్గోలు - భయం.

ENGINEERS SYNDICATE

Corporate Office: 3-6-115, Himayathnagar, Hyderabad-500 029. Ph: 230202, 230909

Branch Offices: Miyapur Ph: 285544 | Saroor Nagar Ph: 879964 | L.B.Nagar Ph: 531652 | R.K.Puram Ph: 879207 | Kachiguda Ph: 552214